ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# ఫుడ్ పాయిజన్ అయిన ప్రజలను పరామర్శించిన సిపిఎం నాయకులు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 24:**
నంద్యాల పట్టణం 38వ వార్డులో నిన్న రాత్రి వైయస్సార్ నగర్ బుడగ జంగాల కాలనీలో దాదాపు 60 మందికి ఫుడ్ పాయిజన్ అవ్వడం జరిగింది వారిని సిపిఎం, డివైఎఫ్ఐ నాయకులు కలిసి ఇంటింటికి తిరిగి వారు ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది.సిపిఎం పార్టీ జిల్లా నాయకులు పుల్ల నరసింహ, పట్టణ కమిటీ నాయకులు శివ డివైఎఫ్ఐ నాయకులు సురేషు, శివ, వెంకటేశు, తిరుమలేశు, రమణ, వీరు అందరూ కలిసి ప్రజల దగ్గరికి వెళ్లి మీ ఆరోగ్యం ఎలా ఉంది అని అడిగి తెలుసుకోవడం జరిగింది. మరియు ముఖ్యంగా రాత్రి సమయంలో తిన్న ఆహారం వలన ఫుడ్ పాయిజన్ జరిగిందని తెలిపారు. అదే విధంగానే ఇక్కడ





ఉండే తాగునీరు వలన కూడా వచ్చిందని వారు తెలిపారు. అదేవిధంగా నే ఫుడ్ పాయిజన్ జరిగిందని తెలిసిన వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ కి సంబంధిత అధికారులకు రాత్రి నుంచి ఇప్పటిదాకా అక్కడే ఉండే వారికి సేవలు అందిస్తున్నారు.వారిని బాగోగులు కూడా చూసుకుంటూ ఉన్నారు. అలాగే వారి బాగు కొరకు తగిన చర్యలు తీసుకుంటున్నామని వారు తెలిపారు. అందుకని వారికి సిపిఎం, డివైఎఫ్ఐ కమిటీల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నాను. అదేవిధంగానే మున్సిపల్ కమిషనర్ తో సిపిఎం నాయకులు మాట్లాడుతూ ఈ సమస్య పరిష్కారం కోసం తన చర్యలు తీసుకోమని ఆ ప్రాంతంలో ఉన్న డ్రైనేజ్ సమస్య మరియు కాలువలు ఇతర సమస్యలు గానీ వెంటనే పరిష్కరించాలని కోరుతున్నాము వారు అన్నారు.

# ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని కలిసిన ఫోర్సెస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 24:**న్యూ ఢిల్లీలోని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరిని ఆమె నివాసంలో మంగళవారం ఫోర్సెస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, రిటైర్డ్ ఐ జి లు, ఏ డి జి లు,, సి ఐ ఎస్ ఎఫ్ డి ఐ జీ స్థాయి అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి వారి సమస్యలు, ఫోర్సెస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతిపాదనలు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి తెలియజేయడం జరిగింది. ఈ అంశాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి, అవసరమైన విధాన మార్పుల కోసం పార్లమెంట్‌లో ప్రస్తావిస్తానని వారికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇచ్చినట్లు చెప్పారు.

# ట్రాన్స్జండర్ సమాజానికి న్యాయం చేయాలని
# పార్లమెంట్ లో గళమెత్తిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

ఆంధ్ర ప్రగతికి నంద్యాల జిల్లా మార్చి 24:
దేశంలో ట్రాన్సజెండర్ ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపాలని కోరుతూ మంగళవారం లోక్ సభలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి గళమెత్తారు.
లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రసంగిస్తూ ముఖ్యమైన విషయం గురించి మాట్లాడటానికి నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు మేడం. గత కొన్ని నెలలుగా కొన్ని ఆందోళనలు ఉన్నాయి. ట్రాన్స్జెండర్ సమాజం యొక్క ఆందోళనలను చూసిన తర్వాత, నేను ఈ బిల్లును వివరంగా చదివాను. ఈ బిల్లు గురించి ట్రాన్స్జెండర్ సమాజం కొంచెం తప్పుగా అర్థం చేసుకుందని చాలా స్పష్టంగా ఉంది. ఈ బిల్లు నేను చెప్పగలను, ఇది గుర్తింపు, న్యాయాన్ని కూడా ట్రాన్స్జెండర్ సమాజానికి అందిస్తుంది, ఇది ఒక చారిత్రాత్మక బిల్లు. రామాయణం, అప్పుడు రాముడు, 14 సంవత్సరాల వనవాసానికి వెళ్ళినప్పుడు, అతనితో వచ్చిన వారు. మీరంతా దయచేసి అయోధ్యకు తిరిగి వెళ్ళండి, నేను నా 14 సంవత్సరాల వనవాసాన్ని పూర్తి చేస్తాను అని ఆయన అంటాడు. ఆ తర్వాత 14 సంవత్సరాల తర్వాత తిరిగి వచ్చినప్పుడు, ఇద్దరు వ్యక్తులు అక్కడ రాముడి కోసం ఎదురు చూస్తున్నారు. అడిగినప్పుడు. మమ్మల్ని నిషేధించారు. మన డ్రామా, మీరు గతంలో ఉన్నారు, పురుషులు, మహిళలు మాత్రమే వెళ్ళాలి. మేము కూడా చెందము, మేము పురుషులు లేదా స్త్రీలకు చెందము. అందువల్ల, శ్రీరాముడు ఆ సమాధానంతో చాలా కదిలించబడ్డాడు, అప్పటి నుండి, అతను ఆశీర్వదించాడు. ఆయన వారిని ఆశీర్వదించి ఇలా అన్నాడు, మీ కాగితాలు మైక్ ను తాకుతున్నాయని నేను చూడగలను, ఇది అంతరాయాన్ని కలిగిస్తుంది. అవును. ధన్యవాదాలు. క్షమించండి. కాబట్టి అతను అందరినీ ఆశీర్వదించడానికి ట్రాన్స్జెండర్‌లకు అధికారం ఇచ్చాడు. మరి అప్పటి నుండి వారు మన సంస్కృతిలో అంతర్భాగంగా మారారు. మరి ముఖ్యంగా నా జిల్లాకు చెందిన ట్రాన్స్జెండర్ కమ్యూనిటీ నా హృదయానికి చాలా దగ్గరగా ఉంది. నేను మీకు చెప్పగలను. కాబట్టి దయచేసి. నేను కాదు. నేను వారు ఇలా అని నమ్ముతున్నాను, వారు రెహనా అని మేము నమ్ముతున్నాము. మోడీజీ అయోధ్యకు అయోధ్యకు రామమందిరం తీసుకున్నప్పుడు, అతను ఖచ్చితంగా ప్రభువు శ్రీరాముని ఆశీర్వదించబడిన మనలను ఆశీర్వదించే ప్రజలకు న్యాయం చేస్తారని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను. బిల్లుకు తిరిగి వస్తే, కొన్ని ఆందోళనలు ఉన్నాయి, దీని గురించిన ప్రధాన ఆందోళన ఏమిటంటే, ట్రాన్స్జెండర్ల నిర్వచనంలో ట్రాన్స్ పురుషులు, ట్రాన్స్ మహిళలను చేర్చకపోవడం.




సామాజిక-సాంస్కృతిక గుర్తింపు కలిగిన వ్యక్తులను ట్రాన్స్జెండర్గా గుర్తించడంతో పాటు, ఈ బిల్లుతో ప్రజలను కూడా కలుపుతారు. జెనెసిస్, ప్రాథమిక లైంగిక లక్షణాలు, బాహ్య జననేంద్రియాలు, ఎండోజెనస్ హార్మోన్ ఉత్పత్తి, అన్నిటిని కలిగి ఉంటాయి. ఇది సరైన వ్యవస్థగా ఉండాలి. మనం పుట్టినప్పుడు, వైద్యులు మన లింగాన్ని నిర్ణయిస్తారు. ఇక్కడ కూర్చున్న ప్రతి ఒక్కరికి మన లింగాన్ని నిర్ణయించడానికి జనన ధృవీకరణ పత్రం ఉంది. ఈ జనన ధృవీకరణ పత్రం మనం చనిపోయే వరకు ఉపయోగించబడుతుంది. ఒక ట్రాన్స్జెండర్ గుర్తింపును ఎందుకు కలిగి ఉండకూడదు? నేను మా సహోద్యోగులలో ఒకరి నుండి విన్నాను, వారు మహిళా రిజర్వేషన్ బిల్లు వస్తుందని చెబుతున్నారు, మనకు మన లింగాన్ని గుర్తించడానికి వ్యవస్థ లేకపోతే, మేము గుర్తిస్తాము. వస్తుంది. మనకు లింగాలను గుర్తించే వ్యవస్థ లేకపోతే, మేము మహిళలుగా గుర్తించబడతాము, తరువాత మహిళా రిజర్వేషన్ నుండి మనం పొందుతాము. అదే వారు చెబుతున్నారు. ఎందుకంటే నకిలీ కేసులు చాలా పెరుగుతున్నాయి. ట్రాన్స్జెండర్‌లుగా నటిస్తున్న నకిలీ కేసులు పెరుగుతున్నాయి. ఒక ట్రాన్స్‌జెండర్ సంఘం నన్ను సంప్రదించింది. ఈ రోజు ప్రతిపక్షం ట్రాన్స్‌జెండర్ సమాజం గురించి, వారి హక్కుల గురించి మాట్లాడుతోంది. కానీ వారు అధికారంలో ఉన్నప్పుడు, వారు ట్రాన్స్‌జెండర్ సమాజానికి న్యాయం చేశారా, వారు వారిని వీధుల్లో వదిలేశారు, వారు రోడ్డుపై కుళ్ళిపోవడానికి వదిలేశారు. నేను మీకు చెప్పగలను, ఏమిటంటే వారు ఆశీర్వాదం కోసం నా నంద్యాల్ జిల్లాలో స్టేషన్. కాబట్టి ఇది ట్రాన్స్జెండర్ జనాభాలో చాలా ఇబ్బందులను సృష్టించింది, ఎందుకంటే వారు మమ్మల్ని ఆధిపత్యం చెలాయిస్తున్నారు. కాబట్టి అలాంటి నకిలీ కేసులు తగ్గాలి. ఈ బిల్లు సర్టిఫికెట్, పుట్టిన తేదీ ఇవ్వడానికి కూడా చేర్చబడింది, పుట్టిన తేదీలో వారు పేరు మార్చుకోవచ్చు, పుట్టిన తేదీలో సెక్స్ కూడా మార్చుకోవచ్చు, ఇది వారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పురుషుడు, స్త్రీ లేదా మూడవ లింగం వంటి లింగ గుర్తింపును ప్రతి విధంగానూ చట్టబద్ధంగా గుర్తించడం జరుగుతుంది, ఈ వ్యక్తులను వీటి ద్వారా గుర్తించవచ్చు. ఈ ప్రజలు చిన్నప్పటి నుంచి ఉన్నారు. పాఠశాల, కళాశాలలో వారి ఉద్యోగాల సమయంలో ప్రతిచోటా వారు వివక్షకు గురయ్యారు, చాలా సమస్యలను ఎదుర్కొన్నారు. ఈ సెక్షన్ 18 మరింత సవరించబడింది. ట్రాన్స్జెండర్ సమాజాన్ని దోచుకునే వ్యక్తుల కోసం ఇది కఠినమైన, కఠినమైన జరిమానాలు అందిస్తుంది కాబట్టి ఈ విభాగం చాలా ముఖ్యమైనది, ఎందుకంటే ఇది ట్రాన్స్జెండర్ సమాజాన్ని దోచుకునే వ్యక్తులపై కఠినమైన, కఠోరమైన శిక్షలను అందిస్తుంది. వారికి చాలా కఠినంగా శిక్ష విధించబడింది. ఏదైనా వ్యక్తిని కిడ్నాప్ చేయడం, నపుంసకత్వం, విచ్ఛేదనం లేదా ఏదైనా శస్త్రచికిత్స, రసాయన లేదా హార్మోనల్ విధానాన్ని లేదా వారి శరీరానికి లేదా శరీరానికి శాశ్వతమైన లేదా తీవ్రమైన గాయం కలిగించడం, పిల్లలను ట్రాన్స్జెండర్గా మార్చడానికి బలవంతం చేయడం కూడా ఇందులో ఉన్నాయి. కాబట్టి 10 నుండి 14 సంవత్సరాల వరకు కఠినమైన శిక్ష, మూడు సంవత్సరాల జరిమానా విధించినందుకు మనం ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుకోవాలి. ట్రాన్స్జెండర్ కమ్యూనిటీ ప్రాథమిక మానవ హక్కుల కోసం కోర్టులకు వెళ్లవలసి వచ్చిన అనేక సంఘటనలు ఉన్నాయి, ఈ బిల్లు మెజారిటీ సమస్యలను పరిష్కరిస్తుంది. స్మైల్ స్కీమ్, ఆయుష్మాన్ భారత్‌లో ఆరోగ్య బీమా వంటి వివిధ పథకాలతో పాటు వారికి షెల్టర్లు, పునరావాసం కల్పిస్తున్నారు, ప్రతి విధంగా మేము సహాయం చేస్తున్నాము ఆంధ్రప్రదేశ్ రెండవ అతిపెద్దది, ఇది రెండవ అతిపెద్ద ట్రాన్స్జెండర్ కమ్యూనిటీని కలిగి ఉంది. భారతదేశం రెండవ అతిపెద్ద ట్రాన్స్జెండర్ సమాజం, మేము వారికి వీలైనంత వరకు సహాయం చేస్తున్నాము, ఈ రోజు కూడా మన సామాజిక సంక్షేమ మంత్రి ట్రాన్స్జెండర్ కమ్యూనిటీకి ఆటోలను పంపిణీ చేశారు. మేము మా రాష్ట్రంలోని ప్రతి ట్రాన్స్జెండర్ వ్యక్తికి ఎన్టీఆర్ భరోసా 4000 పెన్షన్ ఇస్తున్నాము, నేను మంత్రి అభ్యర్థించాలనుకుంటున్నాను, మేము ప్రతి రోజు ట్రాన్స్జెండర్ సమాజం నుండి చాలా ఆందోళనలను పొందుతున్నాము. కాబట్టి ట్రాన్స్జెండర్ సమాజం లేవనెత్తిన ప్రతి ఆందోళనను మంత్రి పరిశీలించాలని నేను కోరుకుంటున్నాను, ఎందుకంటే మనం వారి పక్షాన ఉండాలి, మేము చేస్తామని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను. మనం వారి పక్షాన ఉండాలి, మనం న్యాయం చేస్తామని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను, ఈ బిల్లు ట్రాన్స్జెండర్ సమాజానికి నిజమైన న్యాయం చేస్తుంది. ఈ మాటలతో నేను బిల్లుకు మద్దతు ఇస్తున్నాను అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో సుదీర్ఘ ప్రసంగం చేశారు.

# కొత్తూరులో ఆలయ అభివృద్ధికి 60 వేలు విరాళం..!

**-ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.**

**ఆంధ్ర ప్రగతి పాణ్యం మార్చి 24:**
ప్రముఖ శైవక్షేత్రం లక్షలాదిమంది భక్తుల ఆరాధ్య దైవమైన పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానము ఆలయము అభివృద్ధి నిమిత్తం భక్తులు రూ.61 వేల 132 విరాళంగా మంగళవారం సమర్పించినట్లు ఆలయ ఈవో యం.రామక్రిష్ణ తెలిపారు. కర్నూలు పట్టణం రామలింగేశ్వర నగర్ కు చెందిన అంబాపురం బచ్చు సుబ్రహ్మణ్యం వారి కుటుంబ సభ్యులు రూ. 51,116-/లు, కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణమునకు చెందిన జింకా ప్రసాద్ సతీమణి లలిత పూర్ణ



కుటుంబ సభ్యులు రూ.10,016-/లు విరాళంగా సమర్పించారని, వారికి ఆలయ మర్యాదలతో శ్రీ స్వామివారికి అభిషేకము, అర్చనలు, విశేష పూజలు నిర్వహించి, శేష వస్త్రములు, పూలమాలలతో ఘనంగా సత్కరించి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, సిబ్బంది దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రోళ్ళపాడులో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు.

**ఆంధ్ర ప్రగతి మిడుతూరు మార్చి 24:**
శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ ఆధ్వర్యంలో మిడుతూరు మండలం, రోళ్ళపాడు గ్రామంలోని శ్రీరామాలయం నందు ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు ధర్మప్రచారకులు కె. సిద్దారెడ్డి శ్రీరామపట్టాభిషేకంపై ఉపన్యసించారు. తదనంతరం స్థానిక భజన మండలిచే



భజన కార్యక్రమాలను నిర్వహించారు. తితిదే ఇలాంటి కార్యక్రమాలను మారుమూల గ్రామాలలో కూడా ఏర్పాటు చేయడం అభినందనీయమని సర్పంచ్ పేరెడ్డి వేంకట రామిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమాలు మంగళవారం నుండి శనివారం వరకు ప్రతిరోజు ఉపన్యాసం, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తితిదే హిందూ ధర్మప్రచార పరిషత్ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. మాజీ సర్పంచ్ నాగారెడ్డి రామస్వామి రెడ్డి, ధర్మప్రచారకులు బొంతు రామ్మోహన్, ధర్మప్రచార మండలి సభ్యులు అంబటి శివశంకర రెడ్డి, విశ్వహిందూ పరిషత్ నాయకులు ఎన్.చిన్న నారాయణ, అర్చకులు టి.మనోహర్ శర్మ, ఇ. వెంకటేశ్వర్లు గౌడు, ఇ. నారాయణ గౌడు, యోగి ఎల్లయ్యతో పాటు భజన మండలి సభ్యులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

# సద్దల చంద్రశేఖర్‌కు జిల్లాలో కీలక బాధ్యతల సంకేతాలా..?

**తాడేపల్లిలో వైయస్ జగన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు సద్దల చంద్రశేఖర్ రెడ్డి.**

**ఆంధ్రప్రదేశ్ తాడేపల్లి మార్చి 24:**
వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ను మంగళవారం తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో నంద్యాల జిల్లాకు చెందిన వైసీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంబాబు రెడ్డి ఆశీస్సులతో వైఎస్ఆర్సిపి పార్టీ సీనియర్ నాయకులు సద్దల



చంద్రశేఖర్, పార్టీ రాష్ట్ర బీసీ నాయకుడు నాగేంద్ర లు జగన్‌ను కలిసి తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు సమాచారం. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, ఈ భేటీ కేవలం మర్యాదపూర్వకంగానే కాకుండా నంద్యాల జిల్లాలో పార్టీ భవిష్యత్ వ్యూహరచనకు సంబంధించి కూడా కీలకంగా భావిస్తున్నారు. ముఖ్యంగా సద్దల చంద్రశేఖర్ రెడ్డి పాత్రపై ఈ సమావేశం తర్వాత రాజకీయ వర్గాల్లో విస్తృతంగా చర్చ మొదలైంది. జిల్లాలో పార్టీ కార్యకలాపాలను బలోపేతం చేయడానికి, రాబోయే రాజకీయ పరిణామాలను దృష్టిలో పెట్టుకుని సద్దల చంద్రశేఖర్ రెడ్డికి కీలక బాధ్యతలు అప్పగించే అవకాశమున్నట్లు వైసీపీ అంతర్గత వర్గాలు సంకేతాలు ఇస్తున్నాయి. గత కొంతకాలంగా ఆయన జిల్లా స్థాయిలో పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో ఈ భేటీకి మరింత ప్రాధాన్యత ఏర్పడింది. ఇటీవల నంద్యాల జిల్లాలో పార్టీ నిర్మాణం, వర్గీయ సమీకరణలు, బూత్ స్థాయి బలపరిచే కార్యక్రమాలపై చర్చలు జరుగుతున్న సమయంలో సద్దల చంద్రశేఖర్ రెడ్డి జగన్‌ను కలవడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. జిల్లా రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు ఇది నాంది కావచ్చనే అభిప్రాయాలువ్యక్తమవుతున్నాయి. మొత్తంగా, ఈ భేటీతో సద్దల చంద్రశేఖర్ రెడ్డి భవిష్యత్ రాజకీయ బాధ్యతలపై స్పష్టమైన సంకేతాలు వెలువడినట్లు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. నంద్యాల జిల్లాలో వైసీపీ పునర్వ్యవస్థీకరణలో ఆయనకు ప్రధాన పాత్ర ఉండబోతుందా అన్న అంశంపై ఇప్పుడు అందరి దృష్టి నిలిచింది.

# నంద్యాలలో ఘనంగా ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం..!

**..జిల్లా టీబి క్షయ ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ శారదాబాయి.**












**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 24:**
మార్చి 24వ తేదీన నంద్యాల జిల్లా జనరల్ హాస్పిటల్ మీటింగ్ హాల్ నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధి కారి డా.ఆర్.వెంకట రమణ అధ్యక్షతన, జిల్లా క్షయా అధికారి యం.శారద బాయి ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి గౌరవనీయులైన డిసిహెచ్ఎస్ డా. ఓ.లలిత, నంద్యాల మెడికల్ కాలేజీ నుండి ఎస్పీఎం ప్రొఫెసర్ విజయాకుమారి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.కిరణ్, డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్ డా.నితీష్ రామ్, నంద్యాల టిబి క్లినిక్ డా.అంకిరెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు డా.దస్తగిరి హాజరైనారు. రాబర్ట్ కాక్ చిత్రపటానికి, జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించినారు. ప్రపంచ క్షయ దినోత్సవం గురించి వివిధ అధికారులు మాట్లాడం జరిగింది. తర్వాత గవర్నమెంట్ మరియు శాంతిరామ్ మెడికల్ కాలేజీ, మధు నర్సింగ్ కాలేజీ, ఆర్ఆర్ నర్సింగ్ కాలేజ్ లో నిర్వహించిన ఈజీ మరియు క్విజ్ పోటీల విజేతలకు మొదటి, ద్వితీయ, తృతీయ ప్రైజ్ లు ఇవ్వడం జరిగింది.
విజయ మహిళ మండలి తరపున 10 మంది టీబీ పేషంట్స్ కు ఫుడ్ బాస్కెట్ పంపిణీ చేయటం జరిగింది. తర్వాత క్షయ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం చివరగా డిఎంహెచ్ఓ డా.ఆర్.వెంకటరమణ జెండా ఊపి ప్రారంభించగా, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నుండి సాయిబాబా నగర్ సర్కిల్ వరకు కరపత్రాలు పంపిణి మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమానికి డిస్టిక్ ఎంఓడిటిసి - డా.పీటర్, డిపిసి -లతీఫ్, పిపియం నాగార్జున రెడ్డి, టిబి క్లినిక్ సిబ్బంది మరియు గవర్నమెంట్ మెడికల్ కాలేజీ, ఆర్ ఆర్ మరియు మధు నర్సింగ్ కాలేజీ విద్యార్థులు, పట్టణ ఆరోగ్య కేంద్ర ఏఎన్ఎం లు, ఆశాలు పాల్గొనడం జరిగింది.
ఈ సందర్భంగా జిల్లా క్షయ నివారణాధికారి డా.యం.శారదా బాయి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో 2025 సంవత్సరం లో 58692 క్షయ పరీక్షలు చేస్తే 2871 క్షయ కేసులు నమోదు అయినవి. 3000 మందికి సివై టెస్ట్ లు చేస్తే 7 కేసులు పోసివేటివ్ వచ్చాయి.
టిబి ముక్త్ భారత్ 1.0 లో భాగంగా 2025 లో సుమారుగా 265000 వల్నరబుల్ పాపులేషన్ కు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. టిబి ఎంబీఏ 2.0 లో భాగంగా వీరికి ఎక్స్రే తీయడం జరుగుతుందని తెలియజేశారు. 2030 నాటికి క్షయ అంతమొందించడానికి ప్రజలు సహకరించాలని కోరడమైనది.

